క్లుప్తంగా

కళాశాల నిర్మాణానికి విరాళం


ఎమ్మెల్యేకు చెక్కు అందజేస్తున్న సురేశ్

షాద్‌నగర్: దాతల సహకారంతో పట్టణంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి గురువారం కొత్తూరు మండలం ఎస్‌బీపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత లింగారం సురేశ్ రూ.51వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు సురేశ్ విరాళానికి సంబంధించిన చెక్కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చెంది తిరుపతిరెడ్డి, ప్రభాకర్, పాటిగడ్డ అఖిల్, అశోక్, మాణిక్యం, నందిగామ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బండి సంజయ్‌కి స్వాగతం


ఎంపీకి స్వాగతం పలుకుతున్న నేతలు

షాద్‌నగర్: నారాయణపేట జిల్లా మక్తల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి వెళ్తున్న బీజేపీ ఎంపీ బండి సంజయ్‌కి గురువారం షాద్‌నగర్ పట్టణ శివారులోని బైపాస్ రోడ్డులో బీజేపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్యల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పెద్దఎత్తున బైపాస్‌కు చేరుకొని ఎంపీని శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు హరిభూషణ్, మోహన్‌సింగ్, లష్కర్ నాయక్, ఇస్నాతి శ్రీను, బాల్‌రాజ్, విజయ్, నర్సింహ, బాల్‌రెడ్డి, లక్ష్మీకాంత్, వంశీకృష్ణ, భూపాల్‌చారి, మహేందర్‌రెడ్డి, అశోక్, రవినాయక్, నర్సింహ, శ్రీనివాస్‌శెట్టి, గణేశ్, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం


రథోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు

కేశంపేట: మండల పరిధిలోని వేములనర్వ గ్రామ శివారులోని నంబయ్యగుట్టపైన ఉన్న వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి రథోత్సవాన్ని నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంబయ్యగుట్ట నుంచి రథను లాగుతూ గ్రామ వీధుల్లోకి తీసుకొచ్చారు. రథం ఊరేగింపులో మహిళలు, భక్తుల కోలాటం, భజనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గ్రామస్తులు నర్సింలు, మల్లేశ్, ఆనంద్, పెద్ద నర్సింహులు, శ్రీను, రాఘవేందర్, నవీన్, శ్రీకాంత్, రాజ్‌కుమార్, రమేశ్, పర్వత్‌రెడ్డి, శ్రీశైలం, చంద్రయ్య పాల్గొన్నారు.

అన్నదానం.. మహాదానం

గురుస్వామి గిరిషన్ నాయర్


అన్నదాతను సన్మానిస్తున్న గురుస్వాములు

నందిగామ: అన్నదానం మహాదానంతో సమానమని గురుస్వామి గిరిషన్ నాయర్ అన్నారు. మండల పరిధిలోని అయ్యప్పస్వామి దేవాలయంలో మండల పూజను పురస్కరించుకొని గురువారం మాలదారులకు కొత్తూరు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మామిడి శ్యాంసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని గురుస్వామి ప్రారంభించారు. అనంతరం అన్నదాత శ్యాంసుందర్‌రెడ్డిని గురుస్వాములు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గురుస్వాములు సుదర్శన్, అశోక్, హరిజీవన్, నర్సింహ, చించేటి కృష్ణ, కుమార్ గౌడ్, శ్రీకాంత్, నవీన్‌చారి, లింగం పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో..

షాబాద్: మండల పరిధిలోని కొమరబండ గ్రామానికి చెందిన గురుస్వామి రవీందర్‌రెడ్డి గురువారం 24వ పడిపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదేవిధంగా కేసారం గ్రామానికి చెందిన గురుస్వామి తొంట రాంచందర్ 17వ పడిపూజ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణలతో రెండు గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.

ఫొటో తీసి.. వివరాలు సేకరించి..

- ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో అర్హుల గుర్తింపు
- స్థలం ఉన్న నిరుపేదలకు తొలి ప్రాధాన్యం
- దరఖాస్తుదారుల వివరాలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్న అధికారులు


లింగారెడ్డిగూడలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు

షాద్‌నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకంలో భాగంగా అర్హులను గుర్తించేందుకు గ్రామ, పట్టణాల్లో అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా సర్వేను పక్కాగా కొనసాగిస్తున్నారు.

తొలి ప్రాధాన్యం వీరికే..

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో సొంత ఇంటి స్థలం ఉన్న నిరుపేదలకు తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో ఇంటిని నిర్మించుకున్న వారికి మూడు విడతల్లో నిధులు విడుదల చేయనుంది. వ్యవసాయ కూలీలు, దివ్యాంగులు, దళితులు, గిరిజనులు, అనాథలు, ఒంటరి మహిళలు, వితంతువులు, పారిశుద్ధ్య కార్మికులకు ముందుగా ఇళ్లు కేటాయించనున్నారు.

ఆర్థికసాయం ఇలా..

ఇంటి నిర్మాణంలో భాగంగా బేస్‌మెంట్ లేవల్ పూర్తయిన తర్వాత ప్రభుత్వం మొదటి విడత నిధులు విడుదల చేస్తారు. ఆ తర్వాత ఇంటి నిర్మాణ పనులను అధికారులు పరిశీలించి రెండు, మూడు విడతల్లో మిగితా మొత్తాన్ని అందజేస్తారు. ఈ పథకం కింద ఇల్లు నిర్మించుకుంటే ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రూ.6లక్షలు, ఇతరులకు రూ.5లక్షల చొప్పున మూడు విడతల్లో ప్రభుత్వం ఆర్థికసాయం అందించనుంది.

విస్తృతంగా సర్వే..


ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా అధికారులు గ్రామాల్లో విస్తృతంగా సర్వే నిర్వహిస్తున్నారు. అధికారులు మొబైల్ యాప్‌లో దరఖాస్తుదారు పేరు, ఆధార్ నెంబర్, వార్షిక ఆదాయం, సొంత స్థలం ఉందా, లేదా. స్థలం ఉంటే దరఖాస్తు దారుపేరు ఉందా లేదా అన్న వివరాలను సేకరిస్తున్నారు. అదేవిధంగా పట్టణ, గ్రామాల్లో ఎన్నేళ్లుగా నివసిస్తున్నారు, ఇప్పటివరకు ఇళ్ల పథకం కింద ఏమైనా లబ్ధిపొందారా లేదా అనే విషయాలను సేకరిస్తున్నారు.

- దరఖాస్తుదారు ఫొటోతో పాటు ఇంటి స్వరూపానికి సంబంధించిన మూడు ఫొటోలు తీసుకుంటున్నారు. గతంలో ఇందిరమ్మ ఇళ్లు తీసుకున్నా లేదా అనే విషయాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.
- దరఖాస్తుదారుల ఫొటోలు తీస్తూ, పత్రాలను స్కానింగ్ చేస్తున్నారు.
- ఇంటి స్వరూపం ఎలా ఉంది. గదులు, పైకప్పు వివరాలు, వైవాహిక స్థితి తెలుకుంటున్నారు.
- ఇల్లు నిర్మించుకునేందుకు అవసరమైన స్థలం ఉందా, ఉంటే వాటి పత్రాలు తీసుకొని స్కానింగ్ చేస్తున్నారు. ఒకవేళ స్థలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు లేకపోతే ఇంటి పన్ను రసీదు, కరెంటు బిల్లు, సాదాబైనామా పత్రం స్కానింగ్ చేస్తున్నారు.

సర్వర్ సతాయింపుతో ఇబ్బందులు..

సర్వే కోసం అధికారులు వెళ్తున్నా మారుమూల గ్రామాల్లో సరిగా సిగ్నల్ పనిచేయకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. సెల్‌ఫోన్‌లో సిగ్నల్ ఉండి, ఇంటర్‌నెట్ పనిచేస్తున్న గ్రామాల్లో సర్వే సజావుగా కొనసాగుతున్నా, సిగ్నల్ సరిగా పనిచేయని గ్రామాల్లో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆన్‌లైన్‌లో వివరాల నమోదుకు సమస్యలు తలెత్తుతున్నాయి. ఒక్కో దరఖాస్తుదారుడి వద్ద సుమారు అరగంటకుపైగా సమయం పడుతోంది.

సొంతింటి కల సాకారం



పేదల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేస్తుంది. ఇందులో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని శ్రీకారం చుట్టింది. లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సర్వేలో దరఖాస్తుదారులు పూర్తి వివరాలు అందించాలి.

– వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్యే

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే కాలె యాదయ్య

షాబాద్: కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడ–పామెన గ్రామాల మధ్యలో ఉన్న ఈసీ వాగుపై రూ.5కోట్లతో నిర్మించిన వంతెనను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ నెల 28న వంతెనను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఏట్ల ఎర్రవల్లి, తిమ్మారెడ్డిగూడ గ్రామాల మధ్యలో ఉన్న వాగులపై వంతెనల నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, తుమ్మల నాగేశ్వర్‌రావు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి తమవంతు కృషిచేస్తామన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, నాయకులు షాబాద్ దర్శన్, చెన్నయ్య, పొన్న వెంకట్‌రెడ్డి, తమ్మలి రవీందర్, పీసరి వెంకట్‌రెడ్డి, అశోక్, ఒడదు రాహుల్‌గుప్తా, రాంరెడ్డి, ఖాజామీయా, అక్తర్‌పాషా, శ్రీనివాస్‌రెడ్డి, పండు, మల్లేశ్, హస్మత్‌పాషా, ఆంజనేయులు, రవీందర్‌రెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే నిరుపేదలకు న్యాయం

శంకర్‌పల్లి: కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం మండలంలోని కొండకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామ శివారులో వారికి ఘన స్వాగతం పలికి, ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని శివాజీ, అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాల వేసి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఈసీ వాగు వంతెనను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి


విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఓటమి గెలుపునకు నాంది

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొందుర్గు: క్రీడల్లో గెలుపు, ఓటమిలు సర్వ సాధారణమేనని, ఓటమి గెలుపునకు నాందిగా భావించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. చౌదరిగూడలో గత వారం రోజుల క్రితం ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. ఈ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించాలన్నారు. క్రమశిక్షణ, లక్ష్యం, పట్టుదలతో ముందుకు వెళ్తే క్రీడల్లో రాణిస్తారన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. క్రీడాకారులకు అనుకూలంగా ఉండేందుకు త్వరలో కొందుర్గులో స్టేడియం ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. అనంతరం కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాల్లో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అర్హులందరూ ఇళ్లు నిర్మించుకునేలా అధికారులు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు రాజు, నాయకులు ఆంజనేయులు, పురుషోత్తం రెడ్డి, చంద్రశేఖర్, ఎజాజ్‌అలీ, బాల్‌రాజ్, కృష్ణ, సలీం, చంద్రబాబుగౌడ్, నాగరాజు, సత్యనారాయణరెడ్డి, యాదిరెడ్డి పాల్గొన్నరు.

విజేతగా సన్ రైజర్స్ హైద్రాబాద్.

ఈ టోర్నమెంట్‌లో సన్ రైజర్స్ హైద్రాబాద్ జట్టు ఎంతో కృషిచేసి ప్రథమ స్థానం సాధించుకుంది. అదేవిధంగా ఢిల్లీ క్యాపిటల్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇక క్రీడాకారుడు ఈశ్వర్‌రావు ఎంతో సంయమనంతో ఆడి బెస్ట్ బ్యాట్స్ మెన్‌తో పాటు మ్యాన్ ఆఫ్ ద సీరీస్ అవార్డు దక్కించుకున్నాడు. అదేవిధంగా బెస్ట్ బౌలర్‌గా జబ్బార్, బెస్ట్ ఫిల్డర్‌గా అజ్మీరీ, బెస్ట్ క్యాచ్‌గా మహేశ్ అవార్డులు అందుకున్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్


విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. పట్టణంలోని మరియారాణి పాఠశాల ఆవరణలో నిర్వహించిన 15వ రాష్ట్రస్థాయి జూనియర్ చౌక్‌బాల్ పోటీల ముగింపు కార్యక్రమానికి గురువారం మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు ఆయన బహుమతులు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారిందరినీ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ సత్తాచాటి జాతీయ, అంతర్జాతీయస్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో అథ్లెటిక్ క్రీడాకారులు శంకర్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నట్‌రాజన్, నాయకులు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

కేశంపేట: డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నాగిళ్ల భాస్కర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నాయకులతో కలిసి ఆయన అంబేడ్కర్ చౌరస్తా నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. మొదటగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ నర్సింలుశెట్టికి అమిత్‌షాపై ఫిర్యాదు చేశారు. అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలన్నారు. బీజేపీ దేశప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రూప్లానాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కురిసిన ముసురు వర్షం

మొయినాబాద్‌రూరల్: తుఫాన్ కారణంగా ఈదురుగాలులతో వాతావరణం చల్లబడి ప్రజలను వణికిస్తోంది. గురువారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ముసురు వర్షం కురిసింది. దీంతో వాహనాదారులు ఇబ్బందులు పడ్డారు. ఈదురుగాలులతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు చలికి వణికిపోతున్నారు.

పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

- సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి
- ఘనంగా పార్టీ 100వ ఆవిర్భావ వేడుకలు


చేవెళ్లలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


కొందుర్గులో..

చేవెళ్ల: పేదలు, కార్మికులు, కర్షకుల పక్షాన పోరాటం చేసేది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి అన్నారు. మండల కేంద్రంలో గురువారం సీపీఐ 100వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ మండల కార్యదర్శి సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏర్పడిన మొట్టమొదటి రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ పరిష్కరించిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేసి నిజాం దొరలను తరిమికొట్టినట్లు చెప్పారు. దున్నే వాడికే భూమి అనే నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంచిందన్నారు. బ్యాంకులను జాతీయం చేయటంలో ప్రధానపాత్ర పోషించిందన్నారు. ఈ సందర్భంగా 100 వసంతాల కేక్‌ను కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. నాయకులు ఎం.ప్రభులింగం, వడ్ల సత్యనారాయణ, జె.అంజయ్య, వడ్ల మంజుల, సుధాకర్‌గౌడ్, శ్రీనివాస్, కృష్ణగౌడ్, శివ, యాదగిరి, మీనాక్షి, లలిత, వెంకటమ్మ, రమాదేవి, శ్రీకాంత్, పెంటయ్య, కృష్ణచారి, పోచయ్య ఉన్నారు.

మొయినాబాద్: సీపీఐ వంద సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా గురువారం మొయినాబాద్‌లో ఎర్రజెండాను ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి, మండల కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు జంగయ్య, జహంగీర్, జలీల్, వెంకటయ్య, మల్లేశ్, వీరేందర్, శ్రీనివాస్, సురేశ్ పాల్గొన్నారు.

కొందుర్గులో..

కొందుర్గు: మండల కేంద్రంలో గురువారం సీపీఐ ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య గురువారం బస్టాండ్ ఆవరణలో పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 100 ఏళ్లుగా పేదల పక్షాన పోరాటం చేస్తూ, పేద, బడుగుల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పార్టీ సీపీఐ అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి నర్సింహ, నాయకులు యామిని, బందెమ్మ, సువర్ణ, రమేశ్, సురేశ్, యాదయ్య, దాసు, రాములు, చిలకమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండాలను కాపాడుకుందాం

షాబాద్: విప్లవ పోరాటాల ద్వారా ఎర్రజెండాలను కాపాడుకుందామని, దేశంలో దోపిడీ లేని సమాజ నిర్మాణమే సీపీఐ లక్ష్యమని పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, మహేశ్వరం మండల కార్యదర్శి యాదయ్య, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, నందిగామ మండల కార్యదర్శి గడ్డం జంగయ్య, షాబాద్ మండల కార్యదర్శి జంగయ్య, కార్యదర్శులు శ్రీశైలం, శ్రీనివాస్, నర్సింలు, రాములు, నాయకుల తదితరులు ఉన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

కేశంపేట: మండలంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుక్రవారం పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశ్ తెలిపారు. మండలంలోని ఎక్లాస్‌ఖాన్‌పేట, బైర్కాన్‌పల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన, కొత్తపేటలో అదనపు తరగతి గదులకు శంకుస్థాపన, కేశంపేటలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో కల్యాణలక్ష్మీ, షాదీముబారఖ్ చెక్కుల పంపిణీ చేస్తారని తెలిపారు. అనంతరం వేములనర్వ గ్రామ శివారులోని నంబయ్యగుట్టపై ఉన్న వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొంటారని ఆయన తెలిపారు. ఆయా గ్రామాల్లో ప్రజలతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గంలో మహిపాల్, హరికృష్ణ


కురువ మహిపాల్

చేవెళ్ల: విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన కురవ మహిపాల్ అన్నారు. చేవెళ్లలో గురువారం ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేటలో నిర్వహించిన ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభలు ఘనంగా ముగిశాయన్నారు. ఈ మహాసభలలో పాల్గొన్న అన్ని జిల్లాలకు చెందిన నాయకులకు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పలు బాధ్యతలను అప్పగించినట్లు చెప్పారు. చేవెళ్ల ప్రాంతానికి చెందిన తమకు సభ్యులుగా అవకాశం లభించిందన్నారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా తనకు, ఊరేళ్లకు చెందిన హరికృష్ణను ఎంపిక చేసి ప్రకటించినట్లు తెలిపారు. విద్యారంగ సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు. తనకు అవకాశం కల్పించి ఎన్నికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

సభను విజయవంతం చేయండి

లంబాడీ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు రాజునాయక్


నాయకులకు కండువా కప్పుతున్న రాజునాయక్

కేశంపేట: లంబాడీ హక్కుల సాధనకు ఈ నెల 29న షాద్‌నగర్‌లో నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పిఎస్) మండల అధ్యక్షుడు జర్పుల రాజునాయక్ అన్నారు. లంబాడీ సభ సన్నాహక సమావేశాన్ని మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామ శివారులోని చింతవోనిఒంపుతండాలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... లంబాడీల భాష అయిన గోర్‌బోలికి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాలన్నారు. శ్రీశ్రీ సంత్ సేవాలాల్ జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. మన హక్కుల సాధనపై నిర్వహిస్తున్న లంబాడీ సభలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం పలువురు నాయకులకు కండువాలను వేసి సభకు ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షుడు కరంతోట్ రాంచందర్ నాయక్, హన్మంత్ నాయక్, దేవేందర్ నాయక్, చిన్న నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి భీంభరత్


మాట్లాడుతున్న భీంభరత్

షాబాద్: కార్యకర్తలు పార్టీ బలోపేతం చేసేందుకు సైనికుల్లా పనిచేయాలని పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నాగర్‌గూడ పీఎస్ఆర్ గార్డెన్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో రైతులు సుభిక్షంగా ఉంటారని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రతి నిరుపేదకు అందాలన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు వరం లాంటిందని, మహిళా సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. త్వరలో మిగిలిన గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ నెల 28వ తేదీన సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు, సీతక్క, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్ తదితరులు హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి, పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీశ్, పీసీసీ కార్యదర్శి ఎస్.రాంరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు మంగలి చెన్నయ్య, నర్సింహులు, యూత్ అధ్యక్షుడు సురేందర్, మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, మాజీ సర్పంచ్‌లు బండ మహేందర్‌గౌడ్, రవీందర్, నాయకులు ఉన్నారు.